# ఐటీకీ ఎస్ఈజడ్ రాయితీలివ్వండి

## హైసియా వేదికపై నాస్కామ్ అధ్యక్షుడు సోమ్ మిట్టల్

హైదరాబాద్, న్యూస్‌టుడే: రానున్న బడ్జెట్‌లో ప్రధానంగా మూడు అంశాలపై ప్రభుత్వ సానుకూల స్పందనకు సమాచార సాంకేతిక పరిజ్ఞాన (ఐటీ) పరిశ్రమ ఎదురు చూస్తోంది. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) పథకాన్ని పొడిగించాలని, ప్రత్యేక ఆర్థిక మండలాలతో (ఎస్ఈజడ్) సమానంగా రాయితీలు కల్పించాలని కోరుతోంది. పరిశ్రమ నుంచి పన్ను రూపంలో భారీగా ఆదాయం లభిస్తున్నందున పరిశ్రమపై విధించే పన్ను రేట్లను తగ్గించాలని, చెల్లింపు ప్రక్రియలను సరళీకరించాలని, రాయితీలు కల్పించాలని డిమాండ్ చేస్తోంది. విద్యార్థుల్లో కంపెనీలకు అవసరమైన నైపుణ్యాన్ని పెంచడానికి శిక్షణ, పరిశ్రమకు అవసరమైన బోధనాంశాల రూపకల్పన వంటి వాటి కోసం బడ్జెట్‌లో విద్యకు భారీగా కేటాయింపులు చేయాలని కోరుతున్నట్లు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్) అధ్యక్షుడు సోమ్ మిట్టల్ తెలిపారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ (హైసియా) అవార్డులను ప్రధానం చేయడానికి ముఖ్య అతిథిగా ఆయన ఇక్కడకు వచ్చారు. రాష్ట్రంలో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీల కోసం ప్రత్యేక ఆర్థిక మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు హైసియా అధ్యక్షుడు అనిల్ జంపాల తెలిపారు.



హైసియా అవార్డుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సోమ్ మిట్టల్

### అవార్డుల ప్రదానం

ఐటీ కంపెనీలను ప్రోత్సహించడానికి ఇస్తున్న అవార్డులను హైసియా ప్రకటించింది. 2006-07 ఏడాదికి సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఉత్తమ చిన్న కంపెనీగా తాన్లా సొల్యూషన్స్ ఎంపికయ్యింది. కొత్తగా ప్రారంభించిన ఉత్తమ ఆఫ్‌షోర్ అభివృద్ధి కేంద్రంగా (ఓడీసీ) అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్ అవార్డు అందుకుంది. హైసియా వార్షిక అవార్డులను అందుకున్న మిగిలిన కంపెనీలు..

ఇప్పటికే ఉన్న ఉత్తమ ఓడీసీ: ఏఎండీ ఆర్ & డీ కేంద్రం

ఉత్తమ భారత ఐటీఈఎస్ కంపెనీ: బ్రిగేడ్ కార్పొరేషన్

ఉత్తమ బహుళజాతి ఐటీఈఎస్ కంపెనీ: క్యాపిటల్ ఐక్యూ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్

ఉత్తమ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ (ప్రారంభ దశలో ఉన్నది): పవర్ ఈజీ (ఎఫిజెంట్ ఇండియా)

ఉత్తమ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ (ఇప్పటికే ఉన్నది): వింగ్స్ ఇ-బిజ్(వింగ్స్ ఇన్ఫోనెట్), ఈ విభాగంలో ప్రత్యేక జూరీ అవార్డు ఎంబినక్స్‌కు లభించింది.

ఉత్తమ ఇన్నోవేషన్ అవార్డు: టెస్టర్స్‌డెస్క్.కామ్

ఉత్తమ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తి (సామాజిక బాధ్యతకు సంబంధించి): ఎన్ఆర్ఈజీఎస్ (టీసీఎస్)

నాణ్యత, భద్రత అవార్డు: జెన్ టెక్నాలజీస్

విద్యార్థి అవార్డు: టి.భరత్ శివ కుమార్, వి.సంతోష్‌కుమార్, ఎస్‌హెచ్. సంతోష్ కుమార్, ఆర్.అభిలాష్, ఆర్.వినోద్ రెడ్డి, జి.శ్రీకాంత్, కె.సుధీర్, కె.వైష్ణవి.

ఐటీ/ఐటీఈఎస్ పరిశ్రమకు సేవలందించినందుకు ఏపీఐఐసీ చీఫ్ ఇంజినీర్ పార్థసారధికి కూడా అవార్డు లభించింది.